# పిల్లల కొరకు బైబిలు

బహుమతులు

# పౌలు అద్భుతమైన ప్రయాణములు



వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Janie Forest

దత్తత చేసుకున్న వారు: Ruth Klassen

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించుటకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

యేసు క్రీస్తు దాసులైన
పౌలు, సీలలు చేయని
నేరానికి చెరసాలలో
వేయబడ్డారు. వారు
దయ్యము పట్టిన
స్త్రీలోనుండి



దయ్యమును
వెళ్లగొట్టారు.

ఫిలిప్పీలో విగ్రహములను
ఆరాధించే ప్రజలకు
దేవునికుమారుని
యొక్క శక్తిని
చూపించారు. వారు
కొట్టబడి, బంధించబడి,



చెరసాలలో
వేయబడ్డారు.

పౌలు సీలలు
కోపముతో
ఉండి ఉంటారని
నీవనుకొనవచ్చు.
కాని వారికి కోపము
ఏమాత్రమును లేదు.



మధ్యరాత్రి
వేళలో వారు
పాటలు పాడుచు
దేవుని స్తుతించుట
ప్రారంభించారు. తోటి
ఖైదీలు ఆపాటలను
వింటూ ఉన్నారు.



అకస్మాత్తుగా భూకంపము వచ్చి చెరసాల పునాదులు కదలిపోయాయి. తలుపులన్నియు తెరుచుకోగా ప్రతిఒక్కరి సంకెళ్లు తెగిపోయాయి.





దానిని చూచిన
చెరసాల నాయకుడు
పరుగెత్తుకొనివచ్చి
తలుపులన్నియు
తెరువబడియుండుట
చూచి తన్నుతాను
చంపుకోబోయాడు.



తన ఆధీనములో ఉన్న
ఒక్క ఖైదీ అయినా
తప్పించుకొంటె అతని
ప్రాణమునకు
బదులుగా చెరసాల
నాయకుని ప్రాణము
తీయబడుతుంది.
కనుక కత్తిని తీసి
తనను తాను
చంపుకోబోయాడు.

అప్పుడు పౌలు చెరసాల
నాయకుని బిగ్గరగా పిలిచి-
"ఏ హాని చేసికొనకుము,
మేమందరము ఇక్కడనే
ఉన్నాము" అని చెప్పాడు.
అప్పుడు చెరసాల
నాయకుడు పౌలు
వద్దకు వచ్చి- "అయ్యా,
రక్షణపొందుటకు
నేనేమిచేయవలెనని
అడిగాడు."



అందుకు పౌలు అతనితో-
"ప్రభువైన యేసునందు
విశ్వాసముంచుము;
అప్పుడు నీవును
నీయింటివారును
రక్షింపబడుదురు"
అని చెప్పి వాక్యమును
ప్రకటించాడు.



చెరసాల నాయకుడు
సంతోషముతో
దేవుని వాక్యమును
అంగీకరించాడు.





మరుసటి దినమున
వారు చెరసాలనుండి
విడుదల చేయబడి
అనేక ప్రాంతములకు
వెళ్లి యేసును గురించి
ప్రకటించారు. కొందరు
విశ్వసించారు కాని
కొందరు ఇబ్బందిని
కలుగజేసారు.



కాని దేవుడు వారికి
తోడుగా ఉన్నాడు. ఒక
రాత్రి పౌలు అనేక గంటలు
ప్రసంగిం చుచుండగా ఒక
యౌవనస్తుడు కిటికి
దగ్గరకూర్చుండి
నిద్రపోతుండగా
క్రిందపడ్డాడు. అక్కడ
ఏమి జరిగినదో నీవు
ఊహించగలవు.



ఆ యౌవనస్తుడు చనిపోయాడు. కాని పౌలు కిందికివెళ్లి అతని ఎత్తికొని "అతని ప్రాణమతనిలో ఉన్నది" అని చెప్పాడు. పౌలు ప్రార్థింపగా అతడు బ్రతికాడు. అక్కడ ఉన్న వారందరూ ఎంతో సంతోషించారు.

పౌలు సీలలు ఐరోపాలో ప్రయాణము చేయుచుండగా వారికి అనేకమైన విపత్కరపరిస్థితులు ఏర్పడ్డాయి. ఒకసారి వారు మామూలు ఓడలో ప్రయాణము చేయవలసివచ్చింది.



ఆ ఓడలు ఉక్కుతో చేయబడినవి కావు అవి సాధారణమైనవి. సముద్రముపై తుపాను రేగినప్పుడు ఆ ఓడలు నీటిచేత కొట్టబడతాయి.





పౌలు మరలా బంధింపబడి రోముకు వెళ్లుటకు
ఓడలో ఉన్నాడు. పౌలు రోమాలో రాజు యెదుట
నిలువబడివలసి ఉంది. గాలి ఎదురైనందున ఓడను
ముందుకు నడపడం కష్టముగా మారింది.



తుపాను చేత సముద్రము అల్లకల్లోలముగా మారినది. పౌలుతో పాటు ఆ ఓడలో ఖైదీలు మరియు ఓడ సిబ్బందికూడ ఉన్నారు.

పౌలు వారితో- ఈ ప్రయాణము వలన
మనకు గొప్ప హాని కలుగునని నాకు
అనిపించుచున్నది అని చెప్పాడు.
కాని ఓడ నావికుడు
పౌలు మాటలను
పట్టించుకొనలేదు.



వారు సముద్రము మీద
ప్రయాణమైపోగా ఓడ గొప్ప
తుపానులో చిక్కుకుంది. ఓడ
పగిలిపోకుండునట్లు
త్రాళ్లు మొదలైనవి
తీసికొని ఓడచుట్టు
బిగించి కట్టారు.



ఒకవేళ ఓడ పగిలిపోతే
వారందరూ జలసమాధి
అవుతారు.



మిక్కిలి పెద్దగాలి కొట్టుచున్నందున సరుకులు పారవేయసాగారు. మూడవదినమందు తమ చేతులారా ఓడ సామాగ్రిని పారవేశారు.



రాత్రివేళ దేవునిదూత పౌలువద్దకు వచ్చి భయపడవద్దని చెప్పి బలపరిచింది. అప్పుడు పౌలు తనతోకూడ ఓడలో ఉన్నవారితో– "ధైర్యము తెచ్చుకొనుడి, ...



... దూత చెప్పిన ప్రకారము జరుగునని నేను దేవుని నమ్ముచున్నాను. అయినను మనము కొట్టుకొనిపోయి యేదైనా ఒక ద్వీపముమీద పడవలసి యుండునని చెప్పాడు."



కొన్నిదినములైన తరువాత
మెలితే ద్వీపము దగ్గర నీళ్లు
తక్కువగా ఉన్నచోట రాతికి
తగిలి ఓడ బద్దలైపోయింది.



అప్పుడు ఓడ నావికుడు ఈదగలవారు మొదట సముద్రములో దుమికి పోవలెననియు కొందరు పలకలమీదను, కొందరు ఓడ చెక్కలమీదను పోవలెననియు ఆజ్ఞాపించాడు. ఈలాగు అందరూ తప్పించుకొని దరిని చేరారు.



మెలితే ద్వీపములో దేవుడు తన
శక్తిని చూపించాడు. పౌలు
కొన్నిపుల్లలు ఏరి నిప్పులమీదవేయగా
ఒక సర్పము కాకకు బయటికి
వచ్చి పౌలును కరిచింది.
అక్కడ ఉన్నవారందరూ పౌలు
చనిపోతాడని
అనుకొన్నారు.



కాని సర్పము యొక్క విషమువలన
పౌలుకు ఏహానియు కలుగలేదు.
వారు పౌలును దేవతగా
చూడసాగారు. అనేకమంది
రోగులు వచ్చినప్పుడు పౌలు
ప్రార్థింపగా దేవుడు
వారినందరిని
స్వస్థపరచాడు.



చివరగా పౌలు రోమును చేరాడు. అక్కడ తన మీదనున్న వాదోపవాదాలు పూర్తగుటకు రెండు సంవత్సరములు పట్టింది. ఈ మధ్యకాలములో పౌలు



ఒక అద్దెయింటిలో కాపురముండి తన వద్దకు వచ్చిన వారందరిని చేర్చుకొన్నాడు.

తన వద్దకు వచ్చిన వారితో పౌలు ఏమి
చెప్పాడో నీకు తెలుసా? దేవుని రాజ్యమును
గురించి మరియు ప్రభువైన యేసును గురించి పౌలు
వారికి బోధించాడు. తన
మిగతా ప్రయాణముల
వలె రోమాలో కూడ
పౌలు దేవుని పనిని
ఘనముగా
జరిగించి
ఆయనను
సేవించాడు.



"మంచి పోరాటము పోరాడితిని, నా పరుగును కడముట్టించితిని, నా విశ్వాసమును కాపాడుకొంటిని" అని పౌలు రోమా నుండి ఒక పత్రికను వ్రాశాడు.



పౌలు చివరిరోజుల గురించి బైబిలులో వ్రాయబడలేదుకాని చరిత్రప్రకారముగా అతడు రోమా చక్రవర్తి నీరో ఆజ్ఞమేరకు శిరచ్ఛేదనము చేయబడ్డాడు. నమ్మకమైన దేవుని సేవకునిగా అనేకులకు క్రీస్తును ప్రకటించి పౌలు తన లోక యాత్రను ముగించాడు.



పౌలు అద్భుతమైన ప్రయాణములు

ఈ కథను మనము బైబిలులో

అపొస్తలుల కార్యములు 16, 27, 28
అధ్యాయములు

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే
వెలుగుకలుగును” కీర్తనలు 119:130


ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమైె దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమను, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ంల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16